# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 3.5.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 329 ‖ వెల (Price) రూ.6.50 | దశమి

శుక్రవారం, సూర్యోదయం: 5-49, సూర్యాస్తమయం: 6-37. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణ పక్షం తిథి: దశమి రాత్రి 11-24 వరకు. నక్షత్రం: శతభిషం రాత్రి 12-06 వరకు. వర్జ్యం: ఉదయం 8-31 నుంచి ఉదయం 10-01 వరకు. రాహుకాలం: ఉదయం 10-37 నుంచి పగలు 12-13 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-23 నుంచి ఉదయం 9-14 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-38 నుంచి పగలు 1-29 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-24 నుంచి సాయంత్రం 6-54 వరకు. గురు మౌఢ్యం ప్రారంభం.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## నిప్పుల కొలిమే!

› 7



నిరుటి కన్నా 7.5 డిగ్రీలు అధికం

నల్లగొండ జిల్లా ఇబ్రహీంపేటలో 46.6 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రత

నాలుగు రోజుల్లో 49 డిగ్రీలకు! › 2



పింఛన్ పెంచుడుపై

## ఆశక్కకు ఆశలేదు

కాంగ్రెస్ మాట తప్పింది

ఎప్పటికైనా కేసీఆరే అర్సుకుంటడు

ఆదిలాబాద్ వృద్ధురాలి మాట › 3

• రోడ్‌షో.. జోష్



సికింద్రాబాద్, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఎన్నికల ప్రచారయాత్ర నిర్వహించారు. జూబ్లీహిల్స్, మూసాపేటలో అభ్యర్థులు పద్మారావుగౌడ్, రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి రోడ్‌షోల్లో పాల్గొన్నారు. బీఆర్ఎస్ రోడ్‌షోలకు జనం నుంచి భారీ స్పందన లభించింది. జూన్ 2 తర్వాత హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా మార్చేందుకు బీజేపీ కుట్ర పన్నుతున్నదని కేటీఆర్ ఆరోపించారు.

• మిషన్.. మడుగు నీళ్లు!



కేసీఆర్ హయాంలో నల్లా నీళ్లు తాగింది మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఏజెన్సీ గ్రామం సరసన్నపల్లి. ఇప్పుడా ఊరు తాగునీటికి తండ్లాడుతున్నది. కిలోమీటర్ల దూరంలో ఉన్న మడుగులోని బురద నీటితో గ్రామస్థులు గొంతు తడుపుకొంటున్నారు.

### ఉప్పల్ స్టేడియంలో కరెంట్ కోత!

కార్పొరేట్ బాక్సుల్లో గంటకు పైగా అంతరాయం › 3

# రేవంత్‌రెడ్డే ఫేక్!

## ఆధారాలివిగో.. తప్పయితే నన్ను జైల్లో వేయండి

## నిజమేనని తేలితే మీరు చంచల్‌గూడకు వెళ్తరా?

## ఓయూ హాస్టళ్ల డాక్యుమెంట్‌పై కేటీఆర్ సవాల్

**జైల్లో ఉండాల్సింది ముఖ్యమంత్రే!**

**తప్పుడు డాక్యుమెంట్ పెట్టిన సీఎం**

**ఆయనను వదిలి.. క్రిశాంక్ అరెస్ట్**

**ఫేక్ అని నిరూపించినందుకే పగ**

*సీఎం రేవంత్‌రెడ్డి ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన ఫేక్ డాక్యుమెంట్‌లో ఓయూ చీఫ్ వార్డెన్ స్టాంప్‌ను కూడా మార్చేశారు. తప్పు చేసింది రేవంత్ అయితే, బీఆర్ఎస్ నాయకుడు క్రిశాంక్‌ను అరెస్ట్ చేసి, 14 రోజుల రిమాండ్‌కు పంపించారు. అసలు జైల్లో ఉండాల్సింది ఎవరు?.. ఫేక్ డాక్యుమెంట్ పెట్టిన రేవంతా? అది ఫేక్ అని చెప్పిన క్రిశాంకా? -కేటీఆర్*

హైదరాబాద్, మే 2 (నమస్తే తెలంగాణ): ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్స్‌కు సెలవులు ప్రకటించిన వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించేవిధంగా ఫేక్ డాక్యుమెంట్ పోస్ట్ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ డాక్యుమెంట్ సృష్టించడం నేరమని, ఈ వ్యవహారంలో రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని, ఎన్నికల సంఘం కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందుకు సంబంధించిన ఆధారాలు చూపిస్తానని, ఒకవేళ ఆ సాక్ష్యాలు తప్పని నిరూపిస్తే తాను చంచల్‌గూడ జైలుకు వెళ్లడానికి సిద్ధమని ప్రకటించారు. తాను చెప్పింది నిజమని రుజువైతే, రేవంత్‌రెడ్డి జైలుకు వెళ్లాలని సవాల్ చేశారు. గురువారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కరెంట్ కోత, నీటి సమస్యను కారణంగా చూపుతూ ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్స్‌కు సెలవులు ప్రకటించడం, దానిపై బీఆర్ఎస్ › 2వ పేజీలో



### బీజేపీ కనుసన్నల్లో ఈసీ

మోదీ, రేవంత్ ప్రసంగాలపై చర్యలేవి?

ప్రధానిపై చర్యకు ఈసీకి ధైర్యం లేదు

ముఖ్యమంత్రి మాటలు నీతి సూక్తులా?

మేం 27 ఫిర్యాదులు చేసినా స్పందించలే

కేసీఆర్‌పై మాత్రం ఆగమేఘాలపై చర్యలు

కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే.. వేర్వేరు కాదు

కేసీఆర్ బస్సుయాత్రతో ఆ పార్టీలకు దడ

ఓటుతోనే వాళ్లకు బుద్ధి చెప్పాలి › 2

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



## ఆర్‌ఆర్‌ఆర్ ట్యాక్స్!

రాహుల్..రేవంత్.. రియల్ ఎస్టేట్ ట్యాక్స్

బిల్డర్ల నుంచి ఎస్‌ఎఫ్‌టీకి రూ.100 డిమాండ్

చివరకు రూ.68కి కాంగ్రెస్ నేతల ఒప్పుకోలు

మొత్తం 120 ప్రాజెక్టులతో సెటిల్‌మెంట్

ఆ తర్వాతనే అనుమతులిచ్చిన ప్రభుత్వం › 5

బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి తీవ్ర ఆరోపణలు

# ఈసీ అనుమతించినా పరిహారానికి నో!

**పంట పరిహారం అందించని రాష్ట్ర ప్రభుత్వం**

- పంపిణీకి 10 రోజుల క్రితమే అనుమతి
- అయినా స్పందించని కాంగ్రెస్ సర్కార్
- రైతులకు ఇవ్వాల్సింది రూ.15 కోట్లే
- అవి కూడా లేవా? అంటూ విమర్శలు

హైదరాబాద్, మే 2 (నమస్తే తెలంగాణ): దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్నట్టుగా తయారైంది పంట నష్టపోయిన రైతుల పరిస్థితి. పరిహారం పంపిణీకి ఎన్నికల సంఘం అనుమతిచ్చినా ప్రభుత్వం మాత్రం ససేమిరా అంటున్నది. ఈసీ నుంచి అనుమతి వచ్చి పది రోజులు గడిచినా ప్రభుత్వం మాత్రం దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. అకాల వర్షాలు, వడగండ్ల వానల కారణంగా మార్చిలో 10 జిల్లాల్లో 15,812 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్టు వ్యవసాయశాఖ నిర్ధారించింది. నష్టపోయిన › 8వ పేజీలో






## పోలీసుల అదుపులో కాంగ్రెస్ 'సోషల్' టీమ్!

వీడియో మార్ఫింగ్ ఆరోపణలపై సైబర్‌క్రైమ్ ఆఫీసులో ఆరుగురు

అరెస్టా? కాదా? అనే విషయంపై స్పష్టత ఇవ్వని రాష్ట్ర పోలీసులు

రోజంతా కొనసాగిన సస్పెన్స్

ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేయకుండా ఉండేందుకేనంటూ ప్రచారం!

› 3

## 26, 27 తేదీల్లో టెట్‌కు విరామం?

ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో వాయిదా వేయాలని ఈసీ సూచన

› 9

## నేడు దోస్త్ నోటిఫికేషన్

డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఏర్పాట్లు

› 9





